# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

21 మే 2024

సంపుటి : 01

సంచిక : 353

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

- యాసంగిలో 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరలకే సేకరణ
- స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు చర్యలు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు



**తరంగాలు-హైదరాబాద్,**

రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో రైతుల పండించిన ధాన్యం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నులు పౌరసరఫరాల శాఖ సేకరించింది. ఈ సేకరించిన ధాన్యానికి 3 రోజులలోపే గతంలో రైతులకు ఎన్నడూ లేనట్లుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పుడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా

-మిగతా 2 లో



## కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కూ తప్పదు

-జగన్ అహంకారంతోనే ఓడిపోతున్నారు

-మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చిన ఉచితాలకు.. ఆయన ఇంట్లో కూర్చుని గెలివాలని కాని ఆ పరిస్థితి లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఓడించినట్లే.. జగన్ అహంకారమే ఆయనను ఓడిస్తోందని విమర్శించారు.జగన్.. అభివృద్ధిపై దృష్టి పెడితే మరోలా ఉండేదన్నారు. ఏపీ, తెలంగాణలో రోడ్లు దారుణంగా ఉన్నాయని

-మిగతా 2 లో

# బిఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం



- ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాప విమర్శలు
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కెటిఆర్ విమర్శలు

**తరంగాలు-భద్రాద్రి కొత్తగూడెం,**

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి

-మిగతా 2 లో



## బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవి,సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్..పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం
- రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ

**తరంగాలు-బెంగళూరు,** బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడ్డారు. ఓ వ్యాపారవేత్తకు

-మిగతా 2 లో



## ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్

- ప్రజలను హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్, ఇటీవల ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని.. అందులో అక్రమంగా రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని భయాందోళనకు గురి చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా కేసులో శిక్షలు కఠినంగా ఉంటాయని.. కేసుల నుంచి తప్పించుకునేందుకు రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా

-మిగతా 2 లో





## పివోకెను విలీనం చేయడం ఖాయం

- హర్యానా ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

**తరంగాలు-న్యూఢిల్లీ,**

సార్వత్రిక ఎన్నికల సమయంలో పీవోకే అంశాన్ని లేవనెత్తిన భాజపా.. ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. కచ్చితంగా పీవోకే మన దేశంలో విలీనం అవుతుందని పేర్కొన్నారు. హరియాణాలోని కర్నల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న షా.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370'ను కాంగ్రెస్ తన హయాంలో రద్దు చేయలేకపోయింది. అందుకు కారణం బుజ్జగింపు రాజకీయాలే. అక్కడ ఉగ్రవాద చర్యలు పెరిగిపోయినప్పటికీ అడ్డుకోలేపోయింది. కానీ, మోదీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ఆర్టికల్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం కశ్మీర్‌లో మన త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. మళ్లీ వచ్చేది మోదీ సర్కార్. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుందని అమిత్ షా పేర్కొన్నారు. మైనారిటీ ఓటు బ్యాంకును పొందేందుకే కాంగ్రెస్ అగ్రనేతలైన

-మిగతా 2 లో

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

- జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు

**తరంగాలు-న్యూఢిల్లీ,**



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం

-మిగతా 2 లో

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

- హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ
- అజర్‌బైజాన్ లో ప్రతికూల వాతావారణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..ఇరాన్ ప్రజలకు సానుభూతి
- అధ్యక్షుడితో పాటు విదేశాంగమంత్రి కూడా మృతి

**తరంగాలు-టెహ్రాన్,**



హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి,

-మిగతా 2 లో

## కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కూ తప్పదు

(మొదటి తరువాయి)

అన్నారు. సోమవారం మీడియాతో కిషన్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీని బీజేపీ ఖచ్చితంగా గెలుస్తోందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై గతంల్గో ÷ట్రైర్ అనే అభిప్రాయం ఉండేదని.. ప్రస్తుతం అతనిపై బ్లాక్ మెయిలర్ అనే ముద్ర పడిందని విమర్శించారు. కాంగ్రెస్ క్యాడర్, లీడర్ ఆయనకు సహకరించటం లేదని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని... బీఆర్ఎస్ ప్రభావం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఎన్నిక రావటం బీజేపీకి కలసి వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు

## బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

(మొదటి తరువాయి)

చెందిన ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారు. దాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యం అయ్యాయి. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది తేల్చారు. ఈ పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. జాగ్వార్ లాంటి ఖరీదైన కార్లతో పాటు మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలుగు సినీనటి హేమ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆమె ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'నేను ఎక్కడకు వెళ్లలేదు. హైదరాబాద్‌లోనే ఉన్నాను. ఇక్కడ ఫామ్‌హౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నాను. నాపై వస్తోన్న వార్తలను నమ్మకండి. అవి ఫేక్ న్యూస్. అక్కడ ఎవరు ఉన్నారో నాకు తెలియదు. దయచేసి మీడియాలో నాపై వచ్చే వార్తలను నమ్మకండి' అని విజ్ఞప్తి చేశారు

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

(మొదటి తరువాయి)

2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసింద

## పివోకెను విలీనం చేయడం ఖాయం

(మొదటి తరువాయి)

మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనలేదని షా ఆరోపించారు. ఖర్గే జీ.. మీరు ఎనిమిది పదుల వయసులో ఉన్నా.. దేశ పరిస్థితి గురించి సరిగా అర్థం చేసుకోలేపోయారు. కానీ, హరియాణా యువత కశ్మీర్ కోసం తమ ప్రాణాలు ఇవ్వగలరు' అని విమర్శించారు.

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సిపి



తరంగాలు ప్రతినిధి/వరంగల్

ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల కు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు మరియు స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడం తోపాటు స్ట్రాంగ్ రూమ్ లు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. సిపి వెంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

(మొదటి తరువాయి)

నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. అకాల వర్షాలతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ధాన్యం తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధాన్యం తడిచిన రైతులు ఆందోళన చెందవద్దని, కనీస మద్ధతు ధరకే కొంటామని భరోసా ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో తెలంగాణ మంత్రివర్గం సోమవారం సమావేశమైంది. రాష్ట్ర రైతులకు సీజన్ ప్రారంభం కాబోతోంది, పండించిన ధాన్యం సమస్య ఉంది, స్కూల్స్ ప్రారంభం కానున్నాయి, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఓ నివేదిక ఇచ్చింది. దానిపై చర్చించేందుకు కేబినెట్ భేటీ అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, రేషన్ బియ్యం, ఇతర పథకాలు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఎన్నికల సమయంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పినట్లు చేస్తామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రకటించారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు సంబంధించి ఇతరత్రా అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. అధికారిక కంపెనీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని, రిసీప్ట్ ను పంట వచ్చే వరకు భద్రపరుచుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.600 కోట్లు వెచ్చించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. స్కూళ్లను మోడ్రన్ పాఠశాలలుగా చేసి చూపించడం ఇందిరమ్మ పాలన అన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి శ్రీధర్ బాబును అధ్యక్షుడిగా నియమించామని చెప్పారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం.. మేడిగడ్డ పగుళ్లు, అన్నారం లీకేజీ, మూడో డ్యామ్ ప్రమాదం ఉందని కనుక.. చుక్క నీరు ఆపోద్దని గేట్లు తెరవాలని రిపోర్టులో ఉందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయించామని అన్నారు. ఎంఎస్‌పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

(మొదటి తరువాయి)

ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరపున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది.

# ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం-

(మొదటి తరువాయి)

తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవరహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి.. సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్బ్రాం÷-రతికి గురిచేసింది. ఇరాన్-భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

# ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్

(మొదటి తరువాయి)

ఎందరో సైబర్ నేరగాళ్ల బారినపడి లక్షల్లో సొత్తును నష్టపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ని నమ్మొద్దని.. పోలీసులమని చెప్పగానే భయపడి డబ్బులు ఇవ్వొద్దని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానం వచ్చినా.. మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అయితే, సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండడం ఆందోళనకరమన్నారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు కొత్త కొత్త వాటిని ఎంచుకుంటున్నారన్నారు. ఇంతకు ముందు ఓటీపీ, ఓఎల్ఎక్స్, రెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారన్న ఆయన.. తాజాగా ఫెడెక్స్ పేరుతో మోసాలకు తెరలేపారని చెప్పారు. తాము పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని.. మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు గుంజుతున్నారని అన్నారు. ఎవరూ పార్సిల్స్ పంపనప్పుడు ఎందుకు భయందేనికని ప్రశ్నించారు. మోసాల బారినపడుతున్న వారిలో విద్యావంతులే ఎక్కువ ఉన్నారన్నారు. అవతలి వ్యక్తులు భయపడితే భయపెడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే, పెట్టుబడులు పెడితే లక్షల్లో ఆదాయం వస్తుందని ఆశపడొద్దని సూచించారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టడం మంచిదని చెప్పారు.

## అంకుస్ ఇరానీ చాయ్ అదుర్స్....
## నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి..

**-తొర్రురు పట్టణంలో అంకుస్ ఇరానీ చాయ్ ని సందర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తరంగాలు న్యూస్ తొర్రూర్...**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని తన అభిమాని కోరిక మేరకు తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఇరానీ చాయ్ సెంటర్ వద్దకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాకతో సంబరపడిన అంకుస్ ఎలా ఉన్నావ్ అని ఆత్మీయ పలకరింపుతో ఆనందపడ్డ అంకుస్, వ్యాపారం బాగా జరుగుతుందా అని అడిగి ఆశీర్వదించినారు. ఝాన్సి రెడ్డి తో మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పెద్దగాని సోమన్న, అచ్చి రెడ్డి, కిషన్ యాదవ్, సురేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు..

## ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి



**తరంగాలు /మహబూబాబాద్**
ఆయిల్ పామ్ సాగు పెంచాలి... సోమవారం తేదీ.20.05.2024 నాడు అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కోర్స. అభిమన్యుడు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ జినుగు మరియన్న సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు చేయాలని, రైతులందరూ కూడా పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ పంట వేసే విధంగా సకల చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులను, ఉద్యాన అధికారులను, విస్తరణ అధికారులను సకల చర్యలు తీసుకోవాలని సూచించారు. మరియు ఆయిల్ పామ్ పంటతో స్థిరమైన ఆదాయం సుమారుగా ఎకరాకు ఒక లక్ష రూపాయలు వస్తుంది. ఈ విధంగా ఆదాయం నాలుగవ సంవత్సరము నుండి ముప్పై సంవత్సరాల వరకు వస్తుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ శోభన్ బాబు, శ్రీ రాజ నరేందర్ పాల్గొన్నారు

## హన్మకొండలో తీన్మార్ మల్లన్న సుడిగాలి పర్యటన



**తరంగాలు /వరంగల్**
ఉమ్మడి నల్గొండ -వరంగల్- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ , పబ్లిక్ గార్డెన్, కేయూగ్రౌండ్ అండ్ కేయూ కామన్ మెస్, స్టడీ రూమ్ లో మార్నింగ్ వాక్ ద్వారా విస్తృతంగా పర్యటించారు. ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతరాయ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

**-అదనపు కలెక్టర్ (రెవిన్యూ) యం.నగేష్**



**తరంగాలు-గోపాల్ పెట్**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడచిపోకుండ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం గోపాల్ పేట లోని ఐ.కే.పి, సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యం పై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తాం





**-సంక్షేమ పథకాల అమలులో రాజీ పడం**
**-తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తాం**
**-పాలేరు నియోజకవర్గ ప్రజల రుణ ៖ తీర్చుకుంటా**
**-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**
**-ప్రజల చెంతకే నీ శ్రీనన్న**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :నేలకొండపల్లి:**
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పక్కా ఇళ్లను మంజూరు చేస్తామని, తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం, ముజ్జు గూడెం, అనాసాగరం, సదాశివపురం, పాత కొత్తూరు, నాచేపల్లి గ్రామాల్లో ప్రజలతో సమావేశమై.. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. మహిళలు, రైతులు, గ్రామ ప్రజా ప్రతినిధులతో మాట్లాడి.. ప్రధానంగా చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కక్షపూరితంగా చాలా పనులు ఆపేశారని, ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల అవసరం ఉందని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందించి.. ఎన్నికల కోడ్ ముగిశాక ఆయా పనుల నిర్వహణకు సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల చల్లని దీవెనలతో అసెంబ్లీ ఎన్నికల్లో మంచి విజయాన్ని అందించారని, రాష్ట్ర మంత్రిని అయ్యానని, పాలేరు నియోజకవర్గం తనకు సొంతూరు లాంటిదని.. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకుంటానని అన్నారు.

**నీటి ఎద్దడి రానీయం..**
నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రానీయకుండా.. పనులు చేయిస్తామని తెలిపారు. ప్రజలకు సత్వర సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ పథకాల అమలులో రాజీ పడకుండా ముందుకెళతామని తెలిపారు.

**గత ప్రభుత్వంలో లాగా కాకుండా పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు**
బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల గూడు.. గోడును పట్టించుకోలేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో.. పైరవీలకు తావు లేకుండా అర్హులందరికీ గృహాలు కట్టిస్తామని అభయమిచ్చారు. ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని, పట్టాలు అందజేస్తామని తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో పేదలంతా పక్కా ఇళ్లలో ఉండాలనేదే తన లక్ష్యమని తెలిపారు.

**ప్రతి ఊరిలోనూ పథకాల ఫలాలు కనిపిస్తాయి..**
సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఎన్నికల కోడ్ ముగిశాక అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని చెప్పారు.

**ప్రజలే నా బలం..**
తాను ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటానని, వారే తన బలమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఎన్నికలు, ఉన్నా లేకపోయినా.. జనం బాగోగులు తెలుసుకుంటానని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా కక్షపూరిత రాజకీయాలు ఉండవని అన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**-వేడుకలకు హాజరైన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి**







**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు హాజరయ్యారు. రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్ట్ మిత్రులకు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సొంత ఖర్చులతో ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు చక్కటి పూల మొక్కలు, కనీస వసతులు ఏర్పాటుచేసి గుర్తుండి పోయేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేసిన అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబును, ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ సీనియర్ నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కామర్తి నరేందర్, మూల జీవన్ రెడ్డి, తోట గణేష్, మందుల వెంకటేశ్వర్లు, పప్పుల వేణుగోపాల్, ఆంతోటి శ్రీనివాస్, రోసిరెడ్డి, యాదగిరి, నల్లమోతు శ్రీనివాస్, మురళి,ఉత్కంఠం శ్రీనివాస్, మహేష్, పాశం వెంకటేశ్వర్లు, వీడియో జర్నలిస్ట్ రవి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు,బి.అప్పారావు, రామారావు, యోనా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# కాంగ్రెస్, టీఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి

**తరంగాలు న్యూస్ తొర్రూర్**
వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కర్రు కాల్చి వాత పెట్టాలి అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి లు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలను ఇచ్చి నిరుద్యోగులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల ను,మేధావులను మోసం చేసి అధికారంలో కొనసాగిన, కొనసాగుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లకు ఉ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కు సరైన బుద్ధి చెప్పాలని కోరారు.అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ కి కానుకగా అందించాలని కోరారు.ఉపాధ్యాయ,ఉద్యోగ, నిరుద్యోగ మరియు విద్యార్థుల పక్షాన గత ముప్పై సంవత్సరాలుగా పోరాడుతున్న బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిపిస్తే మండలిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి,ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టి ప్రశ్నించే గొంతుక అవుతాడని, పట్టభద్రులు విచక్షణతో ఆలోచించి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల అశోక్ రెడ్డి,లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, పల్లె కుమార్, రంగు రాములు,దొంగరి మహేందర్,దుబ్బ రాజశేఖర్,సుంకరనేని కోటేశ్వర్,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, మోడపల్లి సోమన్న,అలిసేరి రవిబాబు,గడ్డం నరేందర్, శ్రీకాంత్, చలువాది సత్యనారాయణ, కిన్నెర యాదగిరి, సురేష్, సుధాకర్, రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, రాజకుమార్, నవీన్, సంతోష్, శివ, రాజు, అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము: కలెక్టర్

**తరంగాలు-భువనగిరి కలెక్టరేట్**

నకిలీ విత్తనాలు అరికట్టడంలో డీలర్లు సహకరించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే తెలిపారు. సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ హాలులో ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్రతో కలిసి జిల్లాలోని విత్తన డీలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీలర్లతో మాట్లాడుతూ.. విత్తన డీలర్లు రాబోయే వానకాలం సీజన్ సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన వితనాలు అమ్మాలని, రైతులు నష్టపోకుండా, నకిలీ విత్తనాల బారిన పడకుండా డీలర్లు సహకరించాలని, అమ్మకాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్పి రేట్లకంటే ఎక్కువ అమ్మకూడదని, లేబుల్ లేకుండా అమ్మకూడదని సూచించారు. అనుమతి లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు మార్కెట్లలోనికి రాకుండా నివారించేందుకు నాలుగు మండలాలకు ఒకటి చొప్పున 4 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టీములో ఒక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇద్దరు అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఇద్దరు పోలీసు అధికారులు ఉంటారని, ఎరువులు, విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తారని, లైసెన్సు లేకుండా విత్తనాలు అమ్మినా, మధ్య దళారులు విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెచ్.టి.కాటన్ (కలుపు మందును తట్టుకునే ఒక రకం) విత్తనాలకు మన దేశంలో అనుమతి లేదని, అమ్మితే పి.డి. యాక్టు ప్రకారం



చర్యలు తీసుకుంటామని, అలాగే లూజ్ విత్తనాలు, ఎక్స్పైరీ దాటిన విత్తనాలు అమ్మినా చర్యలు ఉంటాయని తెలిపారు. డీలర్లు తమ షాపులలో రిజిష్టర్లు, బిల్స్ సరిగా నిర్వహించాలని, నిఘా బృందాలకు చూపించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విత్తనాలు, ఎరువులు అమ్మాలని, ఇ - పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరుగాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నకిలీ విత్తనాల పట్ల కలిగే నష్టాలపై, మేలు రకం బ్రాండెడ్ విత్తనాల ద్వారా వచ్చే లాభాలను వివరించాలని, వ్యవసాయ అధికారులు జర్మినేషన్ వస్తుందా లేదా తెలుసుకోవడానికి నాణ్యతా పరీక్షల కోసం విత్తన శాంపుల్స్ హైదరాబాదు రాజేంద్రనగర్ విత్తన పరీక్షా కేంద్రానికి పంపాలని సూచించారు. అనంతరం డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. డీలర్లందరూ వ్యవసాయ, పోలీస్ శాఖలకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలని అన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలుసుకోవాలని, విత్తనాలు అక్రమంగా స్టోర్ చేసినా, రవాణా చేసినా, లూజుగా అమ్మినా జరిమానాతో పాటు శిక్షకు కూడా గురికావాల్సి వస్తుందని, ప్రతి ఏడాది రాచకొండ పరిధిలో రైతులను మోసం చేస్తున్న వారిపై పి.డి. యాక్ట్ ద్వారా శిక్షించడం జరిగిందని, నకిలీ విత్తనాలపై నిఘా పెట్టడం జరిగిందని తెలిపారు. ఎవరైనా రైతులను మోసం చేస్తున్న విషయం తెలిస్తే పోలీస్ శాఖకు టోల్ ఫ్రీ ద్వారా తెలుపాలని, తద్వారా రైతులకు మేలు చేసిన వారవుతారని డీలర్లను కోరారు. సీడ్ సరిగా లేక రైతులకు పంట దిగుబడి సరిగా రాకపోతే కూడా పంట పరిశీలించి అమ్మిన వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని, డీలర్లు అందరూ ప్రభుత్వం సూచించిన బ్రాండెడ్ విత్తనాలని అమ్మాలని, రైతు క్షేమం కోసం అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలోని నేషనల్ హైవేలపై నకిలీ విత్తన రవాణా జరుగకుండా నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు దేవీసింగ్, పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ, జిల్లా విత్తన డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు బజ్జురి రవి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న

**– తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**–మానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్**

**తరంగాలు/కేసముద్రం/**



యువతకు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. సోమవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఇలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అలాంటి వ్యక్తిని మనం శాసనమండలి పంపాలి. పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన సొంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలచిన వ్యక్తిని మనం ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే పట్టాభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుంది. దేశంలోనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి రూ .2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి ఒక కొత్త రాజకీయ వరవడికి తెరలేపిన అవినీతి రహిత రాజకీయ ఉద్యమకారుడు అయినకాంగ్రెస్ పార్టీ ఏంఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అండగా నిలుద్దాం. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు .

# ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమం

**– శిక్షణ నోడల్ అధికారి శ్రవణ్**



**తరంగాలు-నల్గొండ కలెక్టరేట్**

వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించినట్లు ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి తప్పులు జరగకుండా పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు. సోమవారం నిర్వహించిన మొదటి విడత పోలింగ్ శిక్షణ కార్యక్రమానికి ఎఫ్ ఎస్ టి, ఎం సి సి బృందాలు, జోనల్ ఆఫీసర్లు,పిఓ, ఏపీవోలు ఉన్నారు. కాగా ఎఫ్ఎస్ టి బృందంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక బృందం, ఎం సి సి బృందంలో ఎంపీడీవో, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్, జోనల్ అధికారులుగా తహసిల్దార్లు ఉన్నారు. మొత్తం 97 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 232 మంది పిఓ,పిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి శిక్షణ నోడల్ ఆఫీసర్ తో పాటు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి పై విచారణ

**తరంగాలు-చండూరు**



చండూరు మున్సిపాలిటీలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం, జర్నలిస్టు సాగర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తప్పుడు దృవీకరణ పత్రాలు జారీచేసిన కార్యదర్శిని పూర్తి రికార్డులతో హాజరుకావాలని డిపిఓ ఆదేశించినప్పటికీ కార్యదర్శి ఎలాంటి రికార్డులు లేకుండా సమావేశానికి రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారాలతో ధృవీకరణ పత్రాలు జారీ చేశారో ఆధారాలు సమర్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన ఎనిమిది సంవత్సరాలకు ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకోవటం పట్ల వారు అనుమానం వ్యక్తం చేశారు.చండూరు గ్రామపంచాయతిగా కొనసాగిన సమయంలో ఇక్కడ పనిచేసిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు తమవద్ద పంచాయతీ కి సంబంధించిన రికార్డులు లేవని చెప్పటంపట్ల విచారణ అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రికార్డులు లేకపోవడం పట్ల ఇంకా ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో విచారణ చేయాలని అధికారులు ను జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అనంతరం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఖాళీ ఇంటి స్థలాన్ని వారు పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలకు, స్థలానికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో తప్పు జరిగినట్టు వారు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఒకే రోజు తొమ్మిది డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ లు అన్ని ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ సమయంలో నే కావటం పట్ల అనుమానం వ్యక్తంచేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ధ్రువీకరణ పత్రంలో పేర్కొన్న ఇంటి నెంబర్లకు,ఇంటి స్థలానికి పొంతన లేక పోవడం పట్ల విచారణ అధికారులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. రెండు రోజులలో పూర్తిస్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, జర్నలిస్టులు వంగూరి నగేష్,కంచర్ల అంజయ్య, ఎజాజుద్దీన్,సంగెపు మల్లేష్ ,బొల్లం పరమేష్, గంట శ్రీను, జక్కలి నాగరాజు, ఎకర్నాటి వెంకటేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కౌన్సిలర్ కు నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు



**తరంగాలు -వనపర్తి**

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి సోమవారం వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశదినకర్మలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్నారెడ్డి రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించి కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, చెన్నరాములు, రాగి వేణు, పరుశు రామ్, పెబ్బేరు మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, దాసరాజుల భాస్కర్, జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, చరణ్ తదితరులు

# ఎయిర్ కూలర్లు అందజేసిన డాక్టర్ అనితా రెడ్డి



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని ప్రభుత్వ దివ్యాంగుల ఆశ్రమం తో పాటు వృద్ధ ఆశ్రమానికి ఎయిర్ కూలర్లు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఎన్నో కాంపటీటివ్ పరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు వారు సౌకర్యవంతంగా చదువు కోవాలని ఎండ వేడి ఇబ్బంది పెట్ట కూడదని కూలర్లు ఏర్పాటు చేసామని,అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని చక్కగా చదువు కొని వృద్ధిలోకి రావాలని తెలిపారు .దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని, తనకు తోచినమేర వీరికి సహరించడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని, ప్రభుత్వం నుండి అంద వలసిన సౌకర్యాలు, వారి హక్కులు నెరవేరా లని, వారికున్న రిజర్వేషన్ల ప్రకారం వారికి ఉద్యోగాలు అందించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విజేందర్, రాజేశ్వర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్




**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలను వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. కాగా సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ పరిశీలించి స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ తో పాటు హనుమకొండ తహసిల్దార్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ప్రమాద బీమా చెక్కు..

### -కార్యకర్తను పరామర్శించిన చల్మెడ..



**తరంగాలు-వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాముల పర్శయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రమాద బీమా రూపాయలు రూ.2లక్షల చెక్కును సోమవారం బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సీనియర్ కార్యకర్త వంకాయల గట్టయ్యకు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు గట్టయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు, ఆయన ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట జడ్పిటిసి మేకల రవి, ఎంపీటీసీ రవిచంద్రరావు, సీనియర్ నాయకులు రమణారావు, హరికృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, శ్రీనివాస్, రవి, అరుణ్, మహేష్, శ్రీకాంత్, పరశురాములు, శ్రీనివాస్ తోపాటు తదితరులు ఉన్నారు.

# టిప్పర్ లారి ఢీ కొట్టి వ్యక్తి మృతి

**తరంగాలు-శంకరపట్నం**

మండలంలోని తాడికల్ వద్ద జాతీయ రహదారిపై మట్టిలోడుతో వెళుతున్న టిప్పర్ మోటార్ సైకిల్ ను ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పోలీసుల కథనం మేరకు మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన పర్వతం ఎల్లయ్య (53) గత నెల రోజుల క్రితం జీవనోపాధి కోసం తన కన్న కూతురు నివసిస్తున్న,తాడికల్ గ్రామానికి వచ్చి పాత ఇనుప సామాన్లు కొని విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు.బుధవారం తాడికల్ నుండి కేశవపట్నం గ్రామం వైపు తన ఎక్సెల్ మోపెడ్ పై వెళుతుండగా గ్రామంలోని హెచ్డి ఎఫ్ బ్యాంకు వద్ద అతివేగంగా, అజాగ్రత్తగా వెనుక వస్తున,మొరం లోడు టిప్పర్ లారీ ఢీ కొట్టి తలపై నుండి వెళ్లడంతో తల పచ్చలై మెదడు చిట్లి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న కేశవపట్నం ఎస్సై పి. లక్ష్మారెడ్డి, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని, ఢీ కొట్టిన వాహనాన్ని కేశవపట్నంలో పట్టుకొని స్టేషన్ కి తరలించారు.ఘటనా స్థలంలో వివరాలను సేకరించి



మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించాలని మృతుడి బంధువులతో తెలుపగా వారు నిరాకరించి ప్రమాదానికి కారణమైన లారీ యాజమాన్యం తమకు తగిన న్యాయం చేయాలని పట్టుబట్టి, జాతీయ రహదారిపై కొద్దిసేపు బైఠాయించారు. జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, హుజరాబాద్ టౌన్, రూరల్ సిఐలు రమేష్,వెంకట్ లు పరిస్థితిని సమీక్షించి మృతుడి కొడుకు పర్వతం నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు, ఎస్సైలక్ష్మారెడ్డి, తెలిపారు

# తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి : ఎమ్మెల్యే కుంభం

**తరంగాలు-భువనగిరి**



నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీన్మార్ మల్లన్న స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన స్థానికుడని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని పట్టభద్రులను కోరారు. మల్లన్న గెలుపే లక్ష్యం గా కార్యకర్తలు నాయకులు ముందు కు పోవాలన్నారు. మండలాల వారిగా పట్టభద్రుల లిస్టులు తయారు చేశామని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలోపే హామీలు నెరవేర్చామని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 కి గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఆగష్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ సిఏం రేవంత్ రెడ్డి చేయనున్నట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేశారని 20వేల మెజారిటీ వస్తుందన్నారు. 2017లో మల్లన్న పోటీ చేస్తే నేను ప్రతి మండలం తిరిగి ప్రచారం చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ రవి కుమార్, కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, ఎంపీపీ నిర్మల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## కెజీబీవీలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ప్రారంభం..

### – కాస్తూబ్బా గాంధీ పాఠశాల స్పెషల్ అధికారి వెన్నెల



**తరంగాలు-మల్హర్ రావు**

మండలంలోని దుబ్బపేట గ్రామపరిదిలో ఉన్న కస్తూర్బా గాంధీ ఆశ్రమ ప్రభుత్వ బాలికల విద్యాలయంలోని ఇంటర్మీడియట్ కళాశాలలో సిఈసి,ఎంపీహెచ్ డబ్ల్యూ తదితర కోర్సుల కొరకు అడ్మిషన్స్ ప్రారంభమైనట్లుగా పాఠశాల స్పెషల్ అధికారి వెన్నెల తెలిపారు.సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు మండలంలోని పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు ఇంటర్మీడియట్ సిఈసి,ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సుల్లో చేరడానికి ఆసక్తి వున్నవారు సంప్రదించాలని కోరారు.బాలికలకు హాస్టల్ వసతితో పాటు,అనుభవజ్ఞులైన అధ్యాపకనియలచే నాణ్యత బోధన, డిజిటల్ క్లాసురూమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రవేశాలకు ఫోన్ 6281389147 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## డా.తాళ్ల రవిగౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బొనగాని యాదగిరి గౌడ్





**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

ప్రముఖ వైద్య నిపుణులు, ఎస్ ఆర్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత డా. తాళ్ల రవిగౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై డా. తాళ్ల రవిగౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, గోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు డా. లక్ష్మి నారాయణ గౌడ్, డా. అటల్ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్,టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర సెక్రటరీ కోలా రాజేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం నాయకులు గోడిశాల సూరజ్ గౌడ్, మంద శ్యామ్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, బొమ్మెర కుమారస్వామి గౌడ్, దూలం రాజేందర్ గౌడ్, పులి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం..

### -తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే చేస్తుంది.
### - రైతులు ఆందోళన చెందవద్దు.
### -చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే



**తరంగాలు-ఆమనగల్లు**

రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు గురించి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్, డిఎస్ఓ,రైస్ మిల్లర్లతో ఫోన్ ద్వారా మాట్లాడిన రైతుబిడ్డ మన ఎమ్మెల్యే కసిరెడ్డి.

గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందరాదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసానిచ్చారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగులు చేయరాదని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ధాన్యం నిల్వ చేసుకోవడానికి స్థలం లేదు: మార్త వెంకటేశం..



**తరంగాలు- భువనగిరి కలెక్టరేట్**

యాదాద్రి భువనగిరి జిల్లాలో 39 బాయిలు రైస్ మిల్లులకు రబీ, ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని, ధాన్యం నిల్వ చేసుకునే సామర్థ్యం రైస్ మిల్లుల వద్ద లేదా అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం తెలిపారు. సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ రబీ 2022-2023 సీజన్ కు సంబంధించి 1,80,000 టన్నులు, ఖరీఫ్ 2023-24 సీజన్ సంబంధించి 2,20,000 టన్నులు ధాన్యం దిగుమతి చేసుకున్నామని, ప్రస్తుతం మా మిల్లులలో 5,40,000 టన్నుల ధాన్యం సుమారుగా నిల్వ ఉన్నదని , జిల్లాలో 39 బాయిల్డ్ రైస్ మిల్లులో ధాన్యం విలువ కెపాసిటీ సుమారు 3,00,000 మాత్రమేనని, 2,40,000 టన్నుల ధాన్యం మా యొక్క మిల్లు ఆవరణలో, ప్రభుత్వ ప్రైవేటు గోదాములలో నిల్వ ఉన్నాయని తెలిపారు. మా యొక్క మిల్లుల వద్ద ఇంక నువ్వు దిగుమతి చేసుకోవాల్సిన లారీల ధాన్యం సుమారుగా 10,000 టన్నులు ఉందని, ఈ ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు దిగుమతి చేసుకుంటామని, ప్రస్తుతం మా వద్ద దిగుమతికి స్థలం లేనందున దిగుమతి చేసుకోలేకపోతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, కోశాధికారి గారి శెట్టి అశోక్ లు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper


## బీజేవైఎం రాష్ట్ర పదధికారుల సమావేశం-హైదరాబాద్



తరంగాలు–హైదరాబాద్
ముఖ్య అతిధులుగా: కేంద్ర మంత్రి వర్యులు శ్రీ కిషన్ రెడ్డి, BJYM రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ పాల్గొన్నారు. వరంగల్లు, ఖమ్మం,నల్లగొండ జిల్లాల పట్టా భద్రుల MLC ఎన్నికాల సందర్బంగా BJYM రాష్ట్ర పధధికారుల సమావేశం సందర్బంగా BJP స్టేట్ కార్యాలయం నాంపల్లి హైదరాబాద్ పాల్గొనడం జరిగింది. BJP పార్టీ MLC అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డి గారి గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ దిశా నిర్దేశం చేయడం జరిగింది. కార్యక్రమంలో BJYM రాష్ట్ర, జిల్లా,తాలూకా నాయకులు,మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిష్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## బండారు రాధాకృష్ణ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్...

**–హాజరైన పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు**



తరంగాలు –వనపర్తి
కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 31 వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశదినకర్మ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ హాజరై రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్టపాక మహేష్ మాట్లాడుతూ రాధాకృష్ణ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూతి నారాయణ, నందిమల్ల భువనేశ్వరి, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ మధు గౌడ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు, పజిల్, ఆదిత్య, శాంతన్న, సురేష్, కందికోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించడం లేదంటూ సంగెం మధు అసహనం

**– సిబ్బందిపై ఆర్డీఓ చర్యలు తిసుకోవాలని డిమాండ్**



తరంగాలు –బెజ్జంకి
విద్యార్థుల ప్రవేశాలకు అయా దృవీకరణ పత్రాలందజేసే సమయంలో రెవెన్యూశాఖ సిబ్బంది సమయపాలన పాటించడం లేదంటూ ఏఐఎస్ఏఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం తహసిల్ కార్యలయాన్ని ఏఐఎస్ఏఫ్ నాయకులు సందర్శించి సిబ్బంది సమయపాలనను పరిశీలించారు. ఉదయం10.50 ని.దాటినా సిబ్బంది హాజరవ్వలేదని మధు వాపోయారు. మండలంలోని రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించక ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆర్డీఓ తక్షణమే శాఖపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఏఐఎస్ఏఫ్ అధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని మధు హెచ్చరించారు.దొంతరవేణి మహేశ్, చరణ్ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి: సందీప్



తరంగాలు –మల్హర్ రావు
మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని డిడిఓ,ఆరోగ్య కేంద్రం ఇంఛార్జి వైద్యాధికారి సందీప్ ఆదేశించారు. సోమవారం ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంతోపాటు గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని. హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజు, హెల్త్ సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్స్,ఏఎన్ఎంలు,సిబ్బంది పాల్గొన్నారు.

# బాలవికాస వాటర్ ప్లాంట్లకు ఎన్నికలు నిర్వహించాలి

**– మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు**




తరంగాలు–హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ పట్టణంలోని బాలవికాస వాటర్ ప్లాంటుల కు ఎన్నికలు జరపాలని సోమవారం స్థానిక నాయకులు మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య హయాంలో ఎన్నికలు జరిగాయని అన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎన్నికలు పెట్టడం లేదన్నారు. ప్రతి యేటా సభ్యుల సమక్షంలో ఆర్థిక లాభ నష్టాలు చూడాల్సి ఉన్నప్పటికీ అవివే పట్టించుకోవడం లేదన్నారు. పదేళ్లు గడిచిన లెక్కలు, ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బాలవికాస వాటర్ ప్లాంట్ సంస్థ మున్సిపల్ సంబంధించిన భూములు, భవనాలలో ఎటువంటి పన్నులు చెల్లించకుండా వాడుకుంటున్నారన్నారు. ఇటీవల కొన్ని వాటర్ ప్లాంట్ లు లాభాలలో ఉన్న బంధు చేశారని , పట్టణ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ఎందుకు మూసివేశారో ప్రజలకు చెప్పాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, వరియోగుల అనంత స్వామి, వెల్దండి సంతోష్, గాదాస్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి భాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**–గొప్ప నాయకురాలిని కోల్పోయాం: శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు**



తరంగాలు – మల్హర్ రావు
మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాడి కీర్తి భాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. సోమవారం దశదిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొనీ బాధితురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో శ్రీనుబాబు కీర్తిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడారు కీర్తిబాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటమీ, పార్టీ కోసం ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకురాలిని కోల్పొయిందని బావగ్వాదేహానికి గురైయ్యారు. జాడి కీర్తి భాయి అంటే ధైర్యం, చిత్తశుద్ధని,ఆమె బస్ లో,కార్ లో,బైక్ ల మీద లిఫ్ట్ లు అడిగి పగలనక రాత్రనక ప్రజల కోసం వెల్లి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొని సమస్యల పరిష్కారమయ్యేవరకు పట్టువిడువని లీడర్ కీర్తీ భాయిని, ఆమె లాంటి లీడర్ మల్ల పుట్టరన్నారు. యంగ్ లీడర్ జాడి కీర్తి భాయి మన అందరి గుండెల్లో ఉన్నారని,ఆమె కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ మరోసారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మ దిన వేడుకలు

**– బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి**
**–ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావ్**



తరంగాలు –నెల్లికుదురు
మహబూబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి సోమవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మహబూబాద్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామం ప్రతి తండాను అభివృద్ధి చేసిన ఘనదానికి దక్కిందని అన్నారు. కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు ప్రతి గ్రామానికి లింకు రోడ్లు వేయించారని అన్నారు. మహబూబాద్ నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు ఆహారదీశులు కృషి చేశారని అన్నారు. ప్రకటించిన వెంటనే జిల్లా కేంద్రంలో విద్యా వైద్య రంగానికి పెద్ద పీట వేశారని అన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ శ్రీరామగిరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ బోజ్యా నాయక్ సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు భీముడు మాజీ సర్పంచ్ బిక్కు నాయక్ నాయకులు వెన్నాకుల శ్రీనివాస్ యాసం రమేష్ పులి రామచంద్ర గొట్టిముక్కుల బాలాజీ నాయక్ వెంకటేశ్వర రెడ్డి సలుగు శ్రీనివాస్ కొమ్ము అనిల్ మంద అశోక్ బోల్లు మురళి కారం ప్రశాంత్ పిడుగు యాకన్న వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ వచ్చేదాకా పోరాటం చేయాలి : నాయిని భరత్



తరంగాలు –మల్హర్ రావు
బీసీ డిక్లరేషన్ ప్రకటన వచ్చేదాకా పోరాటం చేయాలని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅధితులుగా రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ బీసీ ప్రజా సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన అక్కినవేని సుమన్ ముదిరాజ్ నియమించినట్లుగా తెలిపారు. జిల్లా బిసి డిక్లరేషన్ వచ్చే వరకు నిరంతర పోరాటం చేయాలని పిలుపునిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు ఆవునురి సతీష్, ఉమ్మడి జిల్లా నాయకులు బెజ్జాల కోటి, చీదర్ల రవి, బత్తిని వెంకటేష్, భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొజ్జం ప్రవీణ్ పాల్గొన్నారు

# ఇక మరింత బిజీగా నటి రష్మిక



వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ బ్యూటీ ప్రస్తుతం రష్మిక మందన్నా క్రేజ్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. మిగతా హీరోయిన్స్ ఆమె దరిదాపుల్లో కూడా లేరు. ఒకటి కాదు రెండు కాదు.. ఆమె చేతిలో ప్రస్తుతం తొమ్మిది క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇలా ప్రతీ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ మిగతా హీరోయిన్స్ కి గట్టి పోటీని ఇస్తోంది. రష్మిక చేస్తున్న మోస్ట్ వాంటెడ్ సినిమాల్లో పుష్ప ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నాడు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తరువాత ధనుష్ ప్రధాన ప్రాత్రలో వస్తున్న కుబేర సినిమాలో నటిస్తోంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా కీ రోల్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రౌడీ హీరో విజయ్ దేవరకొండతో కూడా మరో సినిమా చేస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా మొదలయింది. చిలసౌ ఫేమ్ దర్శకుడు రాహుల్ రవీంద్ర తెరకెక్కిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది రష్మిక. గీత ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. తమిళ దర్శకుడు సిబి చక్రవర్తి నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా రష్మికను ఫిక్స్ చేశారని సమాచారం. ఇక తమిళ్ విషయానికి వస్తే అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తోంది రష్మిక.. అక్కడ ముందుగా సూర్య హీరోగా స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్ గా రష్మిక నటిస్తోందట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇక శివ కార్తికేయన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ చేస్తున్న సినిమాలో కూడా రశ్మికనే హీరోయిన్. ఇక హిందీలో కూడా రష్మిక బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే ఆమె హిందీలో చవా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా తరువాత బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సినిమా చేసే అవకాశం దక్కించుకుంది రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తమిళ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సికిందర్ అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే అధికారికంగా మొదలైన ఈ సినిమాలో రశ్మికను ÷నైల్ చేశారట టీమ్. ఇలా వరుసగా సినిమాలు చేస్తూ.. మిగతా హీరోయిన్స్ టచ్ చేయలేని రేంజ్ లో ఉంది రష్మిక.

# మగబిడ్డకు జన్మనిచ్చిన యామీగౌతమి

## వేదవిద్ పేరు పెట్టామంటూ ప్రకటన



నటి యామీ గౌతమ్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యాధార్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆ బాబుకు 'వేదవిద్' అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఆయన పోస్ట్‌కు నెటిజన్లు శుభాకాంక్షలతో కామెంట్లు చేస్తున్నారు. 'యామీ గౌతమ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అక్షయ తృతీయ లాంటి పర్వదినాన మాకు మగ బిడ్డ పుట్టాడు. మరొక అందమైన ప్రయాణాన్ని ప్రారంభించాం. అందరి ఆశీస్సులతో మా కుమారుడికి గొప్ప భవిష్యత్తు ఉండాలని కలలు కంటున్నాం. అతడు ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. మా కుటుంబానికి అలాగే దేశానికి గర్వకారణమయ్యేలా ఎదగాలని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు. యామీ–ఆదిత్య ధార్ 2021లో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 'నువ్విలా'తో తెలుగు తెరకు పరిచయమైన యామీ గౌతమ్ పలు బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యారు. అదే సమయంలో 'గౌరవం', 'యుద్ధం', 'కొరియర్ బాయ్ కల్యాణ్' చిత్రాలతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించారు. ఇటీవల ఆమె నటించిన 'ఆర్టికల్ 370' ఈవెంట్‌లో తల్లికానున్నట్లు ప్రకటించారు.

# పాయల్‌ను సినిమాల నుంచి బ్యాన్ చేస్తామంటూ వార్నింగ్..



పాయల్ రాజ్‌పుత్.. తెలుగు సినీ లవర్స్‌కి ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయాల్సి పనిలేదు. ఆర్ఎక్స్ 100 సినిమాతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది చిన్నది. తొలి సినిమాతోనే తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. అయితే ఆ తర్వాత వరుస అవకాశాలు దక్కించుకున్నా ఆశించిన స్థాయిలో మాత్రం విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే తనకు తొలి విజయాన్ని అందించిన అజయ్ భూపతే పాయల్‌కు మరో సాలిడ్ విజయాన్ని అందించాడు. పాయల్ నటించిన మంగళవారం సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాయల్ మరోసారి లైమ్‌లైట్‌లోకి వచ్చింది. ఇక ఇటీవల ప్రభాస్‌కు సంబంధించిన వార్తలతో ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది పాయల్. ఇదిలా ఉంటే తాజాగా ఓ వివాదం కారణంగా వార్తల్లోకి ఎక్కింది బ్యూటీ. పాయల్‌ను తెలుగు సినిమా నుంచి బ్యాన్ చేస్తామంటూ ఓ చిత్ర యూనిట్ వార్నింగ్ ఇచ్చింది. ఇంతకీ పాయల్‌ను ఎందుకు బ్యాన్ చేస్తామన్నారు. అసలు ఏం జరిగిందో తానే స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపింది. 2019–2020లో 'రక్షణ' అనే సినిమాను ఒప్పుకున్నానని తెలిపిన పాయల్, కొన్ని కారణాల వల్ల ఆ సినిమా విడుదల ఆలస్యం అయిందని తెలిపింది. అయితే తాజాగా మంగళవారం విజయం సాధించిన నేపథ్యంలో ఆ చిత్రాన్ని ఇప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని పాయల్ రాసుకొచ్చింది. అయితే అగ్రిమెంట్ ప్రకారం తనకు చెల్లించాల్సిన రెమ్యునరేషన్ చెల్లించకుండానే ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయింది అయితే తాను ప్రస్తుతం అందుబాటులో లేనని, కానీ తన టీమ్ ఆ చిత్ర యూనిట్‌తో టచ్‌లో ఉందని తెలిపింది. సినిమా ప్రమోషన్స్‌కు రాకపోతే తెలుగు సపినిమా నుంచి బ్యాన్ చేస్తామని బెదిరిస్తున్నారని పాయల్ ఆవేదన వ్యక్తం చేసింది.

# మిరాయ్' నుంచి మంచు మనోజ్ గ్లింప్స్ రిలీజ్




నిన్న యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో పాటు టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ పుట్టినరోజు అన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. అయితే మనోజ్ బర్త్‌డే సందర్భంగా ఆయన సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. హను-మాన్' వంటి బ్లక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ యువకథానాయకుడు తేజ సజ్జా నటిస్తున్న తాజా చిత్రం మిరాయ్ . మిరాయ్ అంటే ఫ్యూచర్ అని అర్థం. ఈ సినిమాకు ఈగల్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. నిన్న మనోజ్ పుట్టినరోజు కానుకగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేశారు మేకర్స్.

# చిన్నప్పుడే నా ఫోటోలు అలాంటి సైట్స్‌లో పెట్టారు..



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ బాలీవుడ్ లో ఇప్పటికే వరుస సినిమాలతో మంచి పేరు తెచ్చుకుంది. దఢక్ సినిమాత్ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత అక్కడ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ సినిమాల కంటే సోషల్ మీడియాలో ఎక్కువగా క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ బ్యూటీ తన అందాలతో కుర్రాళ్లకు మతిపోగొడుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్విస్తుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అదరగొడుతోంది. ఇదిలా ఉంటే తాజాగా జాన్వీ కపూర్ షాకింగ్ విషయాన్ని చెప్పింది తన ఫోటోలను పోర్న్ సైట్స్ లో పెట్టారు అని చెప్పి షాక్ ఇచ్చింది. జాన్వీ కపూర్ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' సినిమాలో నటించింది. ఈ సినిమా మే 31న విడుదల కానుంది. నటుడు రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి జాన్వీ కపూర్ స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ సినిమా గురించి కరణ్ జోహార్ ఓ ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూలో జాన్వీ కపూర్ వ్యక్తిగత జీవితం గురించి కూడా ప్రశ్నలు అడిగారు కరణ్ జోహార్. అలాగే తన పై వస్తున్న ట్రోల్స్ గురించి మాట్లాడింది. నేను చాలా ఏళ్లుగా ఇది చూస్తున్నాను. సోషల్ మీడియా నన్ను చెడుగా చూపించింది. నేను మొదటిసారి 13 ఏళ్ల అమ్మాయిగా ఉన్నప్పుడు ఓ సంఘటన జరిగింది. మా తల్లిదండ్రులతో కలిసి ఓ పార్టీకి వెళ్లాను. ఆ సందర్భంగా తీసిన నా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి ' అని జాన్వీ కపూర్ తెలిపారు 'సోషల్ మీడియా లేదా ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేస్తే బాగుండేది కానీ కొంతమంది నా ఫోటోలను అశ్లీల వెబ్‌సైట్ లో పోస్ట్ చేశారు. మా స్కూల్లో అబ్బాయిలు ఆ ఫోటోలు చూసి నవ్వుకునేవారు. నన్ను అదోలా చూసేవారు" అని జాన్వీ కపూర్ తెలిపింది. ఇప్పటికీ కొంతమంది నెటిజన్స్ జాన్వీ కపూర్‌ను ట్రోల్ చేస్తున్నారు. కానీ జాన్వీ ఎక్కడా కూడా నిరాశ పడలేదు, వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతుంది. క్రేజీ ప్రాజెక్ట్స్ ఒకే చేస్తూ దూసుకుపోతుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటిస్తుంది జాన్వీ. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న సినిమాలోనూ హీరోయిన్ గా ఎంపిక అయ్యింది ఈ చిన్నది

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**